శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తను ఆదుకున్న తెలుగుదేశం పార్టీ



**కోవూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న తెలుగుదేశం పార్టీ మృతుడి కుటుంబీకులకు 5 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కన్నీళ్లు తుడిచే పార్టీ అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో తెలుగుదేశం కేంద్ర కార్యాలయం పంపిన 5 లక్షల రూపాయల చెక్కును రోడ్డు ప్రమాదంలోమృతి చెందినఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పి తిరుపతి కుటుంబ సభ్యులకు అందచేశారు.కార్యకర్తల సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి లోకేష్ గార్లకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా మృతుడు తిరుపతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను ఆదుకునే పార్టీగా తెలుగుదేశం పార్టీని అభివర్ణించారు.

## పటిష్టంగా పబ్లిక్ సర్వీస్‌కమిషన్ పరీక్షల నిర్వహణ

**- డీ ఆర్ ఓ విజయ్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశం**



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 5, ప్ర భాతవార్త** జిల్లాలో ఈనెల ఏడో తారీ ఖున నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటు వం టి అవకతవకలు లేకుండా విజయవం తంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.విజయ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సంబంధిత శాఖ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు, యాజమాన్యాల ప్రతినిధులు వారితో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు రెండు పూటలా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్ష ద్వారా ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. మొత్తం 15 కాలేజీలలో 6600 మంది పోటీ పరీక్షలు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కేంద్రా న్ని త్రాగునీటి వసతిని అందుబాటులో ఉంచాలన్నారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్‌లు ఇన్విజిలేటర్లు బాధ్య తాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికా రులు, చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**కావలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 31 మంది లబ్ధిదారులకు సంబందించిన రూ. 18,07,248 ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మం లో వీటిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన వారు ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు మన కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్ప టి వరకు 902 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 587 మందికి ఇప్పటివరకు చెక్కులు మం జూరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం రూ.5,44,41,980 ఇప్పటివరకు అందించడం జరిగింద న్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలి పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పార్టీ వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికి పదవుల్లో ప్రాధాన్యత :ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** పార్టీ కష్టనష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికి పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే దగుమాటి తెలియజేశారు. కావలి శివాలయం దగ్గం కళ్యాణ మండపంలో శుక్రవారం కావలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్‌గా కాటా భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు గా సోమయ్యగారి రమణ, కమతం ప్రసాద్‌లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సొసైటీ ద్వారా అందే ఋణలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తామని చైర్మన్,డైరెక్టర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, దగుమాటి మాల్యాద్రిరెడ్డి, జలదంకి మండల టిడిపి అధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్, టిడిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, చిలకపాటి శ్రీనివాసులు పలు సొసైటీల ప్రెసిడెంట్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

## పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిని సత్కరించిన అమరా



**కావలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కావాలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆశీస్సులతో కావలి పిఎసిఎస్ చైర్మన్ గా కాటా భాస్కర్ రెడ్డి డైరెక్టర్లుగా సోమయ్య గారి రాంబాబు, కవతం ప్రసాద్ లు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, టిడిపి 3వ క్లస్టర్ ఇంచార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా వారిని దృశ్యాలతో ,పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది

## సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు ఆదర్శనీయం



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** : భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీపీఆర్ నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యావేత్త, రాజకీయ పండితునిగా రాజనీతి కోవిదుడుగా భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మానవతావాది అన్నారు. ఆయన చేసిన బోధనలు విద్యారంగంలో ఆయన చేసిన కృషి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, జొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్ కప్పిర శ్రీనివాసులు, రేవతి దంపతులు



**నెల్లూరు , సెప్టెంబ్ 5, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్ట ర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి దంపతులు శుక్రవారం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక హరినాథపురంలోని నారాయణ కార్యాలయంలో వీబీఆర్‌ను కలిసి పుష్పగుచ్చాలు, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్‌గా తతను నియమించడంలో సహకరించిన మంత్రి నారాయణకు, వేబిరెడ్డికి కప్పిర దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సార్ అనే గౌరవం టీచర్ కే దక్కుతుంది

- అట్టహాసంగా గురుపూజోత్సవ వేడుకలు
- జిల్లాలో మోడల్ ప్రైమరీ స్కూల్సను విజయవంతం చేయవలసిన బాధ్యత టీచర్లదే
- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్
- గురువులంటే జీవితాన్ని నేర్పే జీవన మూర్తి
- జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ





**నెల్లూరు కలెక్టరేట్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** రానున్న ఐదు పది సంవత్సరాల కాలంలో విద్య వ్యవస్థలో వచ్చే మార్పులు దృష్టిలో ఉంచుకొని టీచర్లు తదనుగుణంగా శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు బహికరించి జ్యోతి ప్రజ్వలన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీఎస్( మోడల్ ప్రైమరీ స్కూల్) వ్యవస్థను విజ యవంతంగా నడిపించే బాధ్యత టీచర్లదే అన్నారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం వంతున విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు సమన్వయంతో పనిచేసి విద్యావ్యవస్థలో మార్పులు తేవచ్చు అన్నారు. అందరూ మన పిల్లలు లేని భావించాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. టీచర్లు నాణ్యమైన విద్యను బోధించే విధంగా తమ వంతు నిరంతర కృషి చేయాలన్నారు.

**- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ** ముందుగా గురుపూజోత్సవం, ఓనం పండుగ,మిలాడినబి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. గురుపూజోత్సవం నాడు ఈ సందర్భంగా గురుతత్వాని స్మరించుకోవడం ధర్మమని కొనియాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెం పొందుతున్న ఈ తరుణంలో ఉపాధ్యాయులు తదనుగుణంగా తెర్ఫీదు పొందాలన్నారు. జీవితంలో మర్చిపోలేని వ్యక్తులు తల్లిదండ్రుల తర్వాత గురువులే అన్నారు. జీవితం గురించి నేర్పించే జీవన మూర్తులు గురువులని కొనియాడారు.

**- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ** ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అదేవిధంగా అబ్దుల్ కలాం కూడా ఉన్నారన్నారు. సార్ అనే గౌరవం టీచర్‌కే దక్కు తుందని అభిప్రాయపడ్డారు. ఏసీ నగర్ ప్రభుత్వ స్కూల్‌ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి స్కూల్లో కూడా ఒక వెయిటింగ్ హాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధి కారి డాక్టర్ బాలాజీ రావు మాట్లాడుతూ జిల్లాలో 15 మంది స్కూల్ అసిస్టెంట్లు 25 మంది సెకండ్ గ్రేడ్ టీచర్లు, ఇద్దరు స్కోట్ టీచర్లకు సంబంధించి ఉపాధ్యాయ అవార్డులు బకరించడం జరిగిందన్నారు. గురుపూజోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సముచిత రీతిలో సత్కరించి మెమెంటోలు బహుకరించారు.

# జీఎస్టీని గణనీయంగా తగ్గించిన బీజేపీ ప్రభుత్వంపై ప్రజల హర్షం

- నిత్యవసరాలు, వ్యవసాయ రంగం, విద్యా, వైద్య రంగాలలోని అనేక పరికరాలు, ఔషధాలపై తగ్గిన జీఎస్టీ
- జీవిత భీమా, ఆరోగ్య భీమాపై జీఎస్టీని పూర్తిగా ఎత్తేసిన కేంద్రం
- నాలుగు నుంచి రెండు స్లాబులకు తగ్గిన జీఎస్టీ
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి వెల్లడి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీని గణనీయంగా తగ్గించి, పేద మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా నడుచుకోవడం పట్ల దేశంలో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశంలో అనేక రంగాలలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండు స్లాబులకు తగ్గించి, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు మేలు చేకూర్చారని వివరించారు. ప్రతి రంగంలో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలిగేలా 5, 12, 18, 28 గా నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని 5, 18 కి అనగా 2 స్లాబులకు కుదించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అనేక వస్తువులు చౌకగా లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో డైఫర్లు, ఔషదాలు, జ్వరమాని, ఆక్సిజన్‌కు సంబంధించిన పరికరాల మీద జీఎస్టీ తగ్గించారని చెప్పారు. అలాగే విద్యా రంగంలో విద్యార్థుల కోసం, తల్లికి వందనం నగదు ఇస్తున్నా, ఇది చాలదన్న సంకేతాన్ని దృష్టిలో పెట్టుకుని నోటు పుస్తకాలు, మ్యాపులు, విద్యా రంగానికి సంబంధించిన ఇతర పరికరాలపై 18 నుంచి 5 శాతానికి జీఎస్టీని తగ్గించడం జరిగిందని వివరించారు. అంతే కాకుండా నిత్యవసర వస్తువుల మీద, పాలు, పాల ఉత్పత్తుల మీద జీఎస్టీని తగ్గించి మంచి ఆలోచన చేశారని ఆనందం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ట్రాక్టర్లు, దానికి అనుబంధంగా ఉన్న వ్యవసాయ రంగ పరికరాలపైనా ఎరువుల పైన జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని తెలియజేశారు. అతే కాదు, ఆటోలు, ట్రక్కులు, బైకులు కొనుగోలు చేయాలంటే డీజిల్, పెట్రోల్ రేట్లు ఎక్కువగా ఉన్న ఆలోచనతో వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ముందుకు వచ్చేవారు కాదని, ప్రస్తుతం వాటిమీద 28 శాతం నుంచి 18 శాతానికి జెస్టీ తగ్గిందని తెలిపారు. కార్లను కొనుగోలు చేసేవారు సంబరపడేలా ఒక లక్ష నుంచి ఒక లక్ష 70 వేల వరకు ప్రయోనం కలిగేలా, జీఎస్టీని తగ్గించడం జరిగిందని వివరించారు. అలాగే జీవిత భీమా, ఆరోగ్య భీమా రంగాలపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. ఇది దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ప్రభుత్వంలోని పెద్దలు చర్చించుకుని దేశంలో ప్రజలకు ప్రయోజనం కలిగేలా తీసుకున్న నిర్ణయమని వెల్లడించారు. దీపావళికి ముందే మన ప్రధాని, దేశ ప్రజలకు జీఎస్టీని గణనీయంగా తగ్గించి, పండుగల బొనాంజా ప్రకటించారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వైసీపీ ప్రభుత్వంలోని ఒక మాజీ ఎమ్మెల్యే, తాము అధికారంలోకి వస్తే గొడ్డలితో నరికేస్తాం, పొరపాట్లు చేసిన వారిని చంపుతామంటూ, మాట్లాడిన భాష బాధాకరమని, ఈ దేశంలో ప్రజానీకానికి, భావితరాలకు ఆ పార్టీ ఏం మేసేజ్ ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీని తగ్గించి దేశ ప్రజలకు మేలు చేకూరేలా నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి నిర్మల సీతారామన్‌కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ అసెంబ్లీ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరక్టర్ మొగరాల సురేషన, ముక్క రాధాకృష్ణ, యబ్రోలు రాజేష్, ఫణిరాజు, రత్నం నాయుడు, విజయ, మహేంద్ర, మీడియా ఇన్‌ఛార్జ్ చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే చర్చించాలి

- ఉద్యోగులు ప్రతి పండుగ కి క్యాబినెట్ సమావేశానికి ఎదురుచూపులు
- నెల్లూరు జిల్లా పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఏపీ జె ఎ సీ అమరావతి జిల్లా కార్యవర్గ సమావేశం నెల్లూరులో శుక్రవారం గణంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నలు మూలల నుండి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. 11 జిల్లాలు పూర్తి చేసుకొని 12 వ జిల్లాగా నెల్లూరులో జరుపుకుంటున్నమని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఏపీ జెఎసి అమరావతి జిల్లా కార్యవర్గ సమావేశం మెన్ అండ్ ఉమెన్ రెండు యవర్గాలని కలుపుకొని సమావేశం నిర్వహించడం జరిగిందని ఇక రాష్ట్ర పర్యటనలో భాగంగా చివరి జిల్లాగా చిత్తూరు జిల్లా మాత్రమే మిగిలి ఉందని ఇప్పటికీ అన్ని జిల్లాల వివరాలని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొని వెళ్లి, ప్రధానంగా గత నెల 20వ తేదీ, సి ఎస్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి అన్ని విషయాలను కూడా ప్రభుత్వంలో ప్రధాన భూమిక పోషించేటువంటి ఉద్యోగులు ఉపాధ్యా యులు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పెన్షనర్లు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు రియాల్టర్ సెక్షన్ ఏమి ఏమి అనుకుంటున్నారు అనేటువంటి విషయాలన్నీ కూడా ప్రధానంగా మాకు రావాల్సిన టువంటి వేలకోట్ల రూపాయి బకాయిలు అదేవిధంగా పిఆర్సి అంశం అయ్యర్ ఇచ్చే అంశం అదేవిధంగా డి ఏలు ఇలా అన్ని అంశాలు ఆర్థిక అంశాలతో పాటు ఇతర ఆర్థిక అంశాలు కూడా వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని బొప్పరాజు ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి, అతి త్వరలో పరిష్కారం చూపిస్తామని ఉద్యోగ సంఘాలకు హామీ ఇవ్వడం జరిగిందని ఈ ,రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలని అందించే దాంట్లో రేయి పగలు పనిచేస్తుందని అలాంటి ఉద్యోగులకు గత ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల వారు లబ్ధి పొందిన అతి ఎక్కువ నష్టపోయిన వర్గం ఏదైనా ఉంది అంటే ఉద్యోగుల వర్గం ఒకటని ఈ సందర్భంగా తెలియజేశారు ,కాంట్రాక్ట్ ఉద్యోగులకు రికార్డ్స్ చేస్తామని కేవలం 3000 మందికి చేసి 7,000 మందికి వదిలేసారని అదేవిధంగా లక్షలాది అవుట్సోర్సింగ్ ఉద్యోగాల జీతాలను 30 పెంచుతామని కేవలం 23 పెంచారని సంక్షేమ పథకాలన్నీ కట్ చేయడం జరిగిందని అదే విధంగా గ్రామ వార్డు సచివాలయాలు 1,40,000 మందిని ఇంక్లూడ్ క్లూడ్ చేస్తామని వాళ్లకి నోస్టల్ ఇంక్రిమెంట్స్ సంగతి చెప్పలేదు వాళ్ల ప్రమోషన్ సంగతులు చెప్పలేదని, అతిపెద్ద వర్గం అయినటువంటి పెన్షన్ల వర్గం చాలా బాధల్లో ఉన్నారని అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సందర్భంగా బొప్పరాజు తెలియజేశారు. కోటమి ప్రభుత్వం కావాలని అన్ని మెజారిటీ ఉద్యోగ వర్గాలు కోరుకొని మరి తీసుకొని వస్తే, ఈరోజు తమ సమస్యలు చర్చ కూడా చేయకపోవడం చాలా బాధాకరమని ఎందుకు ప్రభుత్వం కనీస ఉద్యోగుల అంశాలని చర్చ చేయడం లేదని సి చేయడం లేదని సి ఎస్ ఐ ఆర్ సంగతి తెలియజేయడం లేదని పిఆర్సి కమిషన్ ఎందుకు నియమించలేదని పిఆర్సి విషయాలు తేల్చాలని ఉద్యోగస్తులు ప్రతి క్యాబినెట్ కి ఎదురు చూస్తున్నారని ప్రతి పండక్కి ఎదురుచూస్తున్నారని సందర్భంగా తెలియజేశారు ఉద్యోగస్తులకు హెల్త్ కార్డు విషయమైతే చాలా దారుణంగా ఉందని ఏ హాస్పిటల్‌కి పోయినా తమకు సకాలంలో వైద్యం అందడం లేదని ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు తమకు చర్లించడం లేదని, ఉద్యోగ సంఘాలతో చర్చించి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఉద్యోగుల పడుతున్న సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచల్ రెడ్డి, డేనియల్, పేటర్ రావు, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు తాసిల్దార్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టన్నుల వ్యర్థాల బయోమైనింగ్ పని 50 శాతం పూర్తి



**నెల్లూరు కార్పొరేష న్,సెప్టెం బర్ 5,ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డుల లో గల వ్యర్థాలు (లెగసీ వేస్ట్ ) 3,24,479 టన్నులను మెసర్స్ జిగ్మ నోబె ల్ గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూ షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా బయోమైనింగ్ పద్ధతి లో ప్రాసెసింగ్ చేస్తున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ గురువారం ఒకప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు 1,68, 430 టన్నుల వ్యర్థాలను అనగా 50 బయోమైనింగ్ పని పూర్తి కాబడినదని తెలిపారు. అదేవిధంగా మిగిలిన మట్టిని లోతట్టు ప్రాంతము బోడి గాని తోట పార్కు స్థలము, ఎన్టీఆర్ నగర్ బరియల్ గ్రౌండ్, పినాకిని పార్క్ వద్ద ఖాళీ స్థలము, ఎన్టీఆర్ నగర్ లో గల ఈ.ఎల్.ఎస్. ఆర్. పద్మావతి నగర్ గ్రీన్ సిటీ, భగత్‌సింగ్ కాలనీ లేఅవుట్ సైట్ నందు వినియోగి స్తున్నామని కమిషనర్ తెలియజేశారు. దొంతాలి డంపింగ్ యార్డ్ లోని మట్టిని సర్వేపల్లి సమీపములో ఉన్నపిగ్ షెల్టర్స్ స్థలంలో ఉన్న లోతట్టు ప్రాంతాలను లెవలింగ్ చేయడానికి వినియోగిస్తు న్నారని తెలిపారు. బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా వచ్చిన మట్టి వలన హానికర సమస్యలు తలెత్తవని, ఇది శాస్త్రీయ బద్ధంగా జరుగుచున్న ప్రక్రియ అని కమిషనర్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానంలో బయోమైనింగ్ ప్రక్రియ జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు.

## గంజాయి విక్రయిస్తున్న రౌడీషీటర్స్ అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** గంజాయి విక్రయిస్తున్న స్థానిక పోస్టల్ కాలనీకి చెందిన మేరిగ ప్రవీణ్ అలియాస్ చింటు, కనుపర్తిపాడు గ్రామానికి చెందిన చెముడుగుంట రవి కిరణ్ అనే రౌడీ షీటర్లు పొదలకూరు రోడ్డు లోని క్యాన్సర్ హాస్పిటల్‌కు సమీపంలో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రహరి గోడ వద్ద రోడ్డు మార్జిన్‌లో ఉన్న చెట్టు వద్ద ప్రభుత్వ నిషేదిత గంజాయి అక్రమరవాణా చేసి, అమ్ముతుండగా దరామిట్ట పోలీసు స్టేషన్ సీఐ రోశయ్య ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3 కిలోల గంజాయిని స్వాదినం చేసుకోని వారిని రిమాండ్‌కు పంపించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## 6 వ తేది జరిగే స్రీశక్తి ర్యాలీకి తరలిరండి



**సీతారామపురం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** సూపర్ 6 పథకాల అమలులో భాగంగా ప్రారంభించిన స్రీశక్తి పథకం విజయవంతం అయిన సందర్భంగా శనివారం ఉదయగిరి నియోజకర్గ శాసనసభ్యులు కాకార్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరులోని ఆర్‌టిసి బస్టాండ్ కూడలి నుండి ఎస్‌సి కన్వెన్షన్ హాల్ వరకు నిర్వహించే మహిళల ర్యాలీ,అనంతరం నిర్వహించే భారీ బహిరంగ సభకు సీతారామపురం మండలంలోని కూటమి మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల టిడిపి కో ఆర్డినేటర్ చింత శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల హామిలలో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ 6 పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల చిత్త శుద్దితో పనిచేస్తుందని అన్నారు.

## ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు



**చేజర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేజర్లలలోని ఎస్‌వి కాలనీలో ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆ గ్రామ దళిత నాయకులు సోమవరపు హజరత్తయ్య శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపించడంతో ఆలయ అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో కాలనీ వాసులు ఆత్మకూరు సుబ్బారాయుడు,తిరుపతయ్య, అర్జునకుమార్,కాకుమూరు జైరామయ్య, బి .దొరబాబు ధన్యవాదాలు తెలిపారు.

## బైక్ ప్రమాదానికి గురైన విలేఖర్‌కి పరామర్శ



**మనుబోలు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ఇటీవల బైక్ ప్రమాదానికి గురై నెల్లూరులోని హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న విశాలాంధ్ర పత్రిక విలేకర్ దాచూరి రవీంద్రని మనుబోలు జనసేన పార్టీ మండలాధ్యక్షులు పెనుబాక ప్రసాద్ శుక్రవారం నాడు కలిసి ఆయనను పరామర్శించారు. త్వంగా కోలు కోవాలని దేవుడ్ని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఖాదర్ వల్లి నీటి సంఘం టిసి మెంబర్ మహేష్ జాకిర్ తదితరులు పాల్గోన్నారు.

## నెల్లూరు జిల్లా పాఠశాలల సమైక్య కార్యదర్శిగా ఎంపికైన బీమతాటి వెంకటరమణయ్య



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** సంగం మండలంలోని జిబికె ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ,విద్య ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న భీమతాటి వెంకటరమణయ్యను నెల్లూరు జిల్లా పాఠశాలల సమైక్య కార్యదర్శిగా ఎంపిక చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాదికారి ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.ఎంతో మంది విద్యార్దులను క్రీడలలో తీర్చి దిద్ది రాష్ట్ర స్దాయి,జాతీయ స్దాయి అవార్డులు తెప్పించిన భీమతాటి వెంటరమణయ్య పి.డికి విద్యాశాఖ సముచిత స్దానం ఇచ్చిందని పలువురు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సామర్థ్యాన్ని పెంచుకోండి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** విద్యాలయాలు పాఠ్యాంశాలను బోధించే కర్మాగారాలుగా మారినప్పుడే ఉత్తమ ఫలితాల సాధనకు అవకాశం ఏర్పడుతుందని నెల్లూరు అర్బన్, రూరల్ ఎంఈఓ బి.తిరుపాలు వెల్లడించారు. నేటి ఆధునిక సమాజంలో ర్యాంకుల కోసం పరితపిస్తున్న తీరు ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగించే అంశంగా చెప్పుకోవచ్చని, కానీ అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు మారాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం పాఠ్యాంశాల బోధన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారాలన్నారు. నెల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులకు టీచర్స్‌డే సందర్భంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుపాలు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్ళు, ప్రైవేటు పాఠశాలలతో పోటీపడే తత్వాన్ని పెంచుకోవాలన్నారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల కొరత ఉన్నప్పటికి పాఠ్యాంశాలను బోధించే విషయంలో వెనుకంజ వేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మండల అధ్యక్షులు బూడిద విజయకుమార్, పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉత్తమ టీచర్లకు సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ స్కూళ్లలో అదనపు బాధ్యతలతో ఉపాధ్యాయులు సతమతం కాకుండా చూడాలని ఎంఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ బి.తిరుపాలు ఆధ్వర్యంలో సన్మానాలు చేసి అభినందించారు.

## షెడ్యూల్ తెగల వారి భూ సమస్యలు పరిష్కారం ప్రత్యేక గ్రీవెన్స్ తహసిల్దార్



**కొడవలూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రజా రైతు సమస్యలపై షెడ్యూల్ తెగల వారి భూ సమస్యల పరిష్కారం నేడు కావలి ఆర్డిఓ కార్యాల యంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే జరుగుతున్నదని తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ప్రజలు జరిగే ప్రత్యేక గ్రీవెన్స్ డే కు వారి భూ సమస్యలను తెలియపరచి సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుండి 2:30 వరకు గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుంది కాబట్టి మండల షెడ్యూల్ తెగలవారు హాజరు కావాలని ఆమె కోరారు.

## భూ వివాదాలకు పరిష్కారం : తహసిల్దార్



**విడవలూరు, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :**మండలంలోని భూ వివాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా అధికారుల ఆలోచనలతో కావలి ఆర్డీవో కార్యాలయం నందు ప్రత్యేక పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ కె.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ తెగలు సంబంధించిన ప్రతి ఒక్కరూ వారి భూ సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరిగా హాజరై పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా చేజర్లలలో ఉపాధ్యాయు దినోత్సవ వేడుకలు



**చేజర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చేజర్ల మండల విద్యాశాఖ కార్యలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఇందిర,డి సి మస్తానయ్య ,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణనన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. అనంతరం మండల విద్యాశా కాధికా రులు మాట్లాడుతు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత అంతటి స్దానం గురువులకు దక్కిందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్దులను భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకం అని తెలియజేశారు. విద్యార్దుల అభివృద్దిలో ప్రధాన భూమిక ఉపాధ్యాయులు అని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తారని తెలిపారు. అలాగే ఎన్‌వి కంద్రిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియారు. సర్వేపల్లి రాధాకృష్ణనన్ ప్రాముఖ్యత గురించి విద్యార్దులకు తెలియజేశారు. బిల్లుపాడు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి రాధాకృష్ణనన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సెప్టెంబర్ 5 డాక్టర్ రాధాకృష్ణనన్ జయంతిని ఎందుకు జరుపుకుంటారో దాని ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అలాగే లుంబిని విద్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణనన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఉపాధ్యాయులను శాలువాలతో ,జ్ఞాపికలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశా లల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## 6 న గిరిజనుల భూమి సమస్య లపైన ప్రత్యేక గ్రీవెన్స్

**బిట్రగుంట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ తెగల వారి భూ సమస్యల పరిష్కారం విషయమై విజ్ఞప్తులు స్వీకరించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి, కావలి వారి కార్యాలయం నందు ఈ నెల 6 వ తేదీన ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించబడును. కావున బోగోలు మండలం లోని షెడ్యూల్ తెగల వారు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొనవలసినదిగా తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## 7వ తేదీ సాయంత్రం కొండ బిట్రగుంట దేవస్థానం మూసివేత

**బిట్రగుంట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఈ నెల 7 వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం సాయంత్రం నుండి దేవస్థానం మూసివేస్తున్నట్లు ఈఓ రాధాకృష్ణ తెలిపారు. సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం నుండి భక్తులు దర్శనం చేసుకోవచ్చు అని గమనించాలని సూచించారు.

## బెజవాడ వంశీకృష్ణారెడ్డికి ఏఎంసి పదవి దక్కడం చాలా సంతోషం : చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, మురళీ



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కోవూరు ఏఎంసి చైర్మన్‌గా బెజవాడ వంశీకృష్ణారెడ్డి ఎంపిక కావడం పట్ల బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దంపతులు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇంట్లో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో కేకును కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## 9, 11న అంగన్‌వాడీలకు ఇంటర్వ్యూలు



**ఉదయగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఉదయగిరి శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నుండి సీడీపీఓ పుణ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9, 11 తేదీలలో అంగన్‌వాడీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి ఐసీడీఎస్ సీడీపీఓ పుణ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో పది ఆయా పోస్టులు రెండు క్యాకర్త పోస్టులు ఖాళీలు ఉన్నాయి. అందులో ఆయా పోస్టులకు 16 దరఖాస్తులు వచ్చాయని కార్యకర్తల పోస్టు కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత లేకపోవడంతో తిరస్కరించేటట్లు తెలిపారు. 9వ తేదీన ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అలాగే 11వ తేదీన కందుకూరు ఆర్డీఓ కార్యాలయం నందు ఆ పరిధిలోని ఆయాలకు కార్యకర్తలకు ఇంటర్వ్యూ జరుగుతాయని ఆమె తెలిపారు.

## నడిమూరులో అన్నదానం



**వింజమూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** వింజమూరులో నడిమూరు నందు శ్రీ విఘ్నేశ్వ స్వామి ఆశీస్సులతో నడిమూరు యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అన్నదానం భక్తులకు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకుని గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఏడాది గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు. గత 10 రోజులుగా పూజలందుకున్న గణేశుడు శనివారం నిమజ్జన సందర్బంగా ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి ప్రతి రోజు ధూప దీప నైవేద్యాలను సమర్పిస్తూ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి అనుగ్రహంతో ప్రజల కష్టాలు తొలగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్దింప చేయాలని భక్తుల మనసారా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.

## 'పేట'లో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**అనుమసముద్రంపేట,సెప్టెంబరు5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఎంఆర్‌సి భవనంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ జ్యోతి, ఎంఇఒ-2 డి.సాయిప్రసాద్‌ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లోని 11మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.రుక్మిణి, గోళ్ళ హరికృష్ణ, పి.వెంకటేశ్వర్లు, షేక్ జిలానీబాషా, చిన్నాబత్తిన శివకుమార్, డి.రఘునందన్, ఎం.రాజేష్, పి.రాము, వి.రజని కుమారి, గోళ్ళ వెంకటరాజా, సిఆర్‌ఎంటి రఫీలను ఉత్తమ ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది , వారి బంధుమిత్రులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఇరపని



**వలేటివారిపాలెం సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మండలంలోని చుండి గ్రామ నివాసి బీసీ వాల్మికి సామాజికవర్గానికి చెందిన ఇరపని అంజయ్యను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా విభాగం బీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ మేరకు శుక్రవారం అధికారికంగా ప్రకటిం చారు. ఈయనతోపాటు వైస్‌ప్రసిడెంటుగా ఉలవపాడుకి చెందిన అమ్మనబ్రోలు బ్రహ్మయ్య,సెక్రటరీగా తోట రమేష్,సభ్యులుగా కందుకూరుకి చెందిన చింతలపూడి సురేష్,లింగసముద్రంకు చెందిన మాచేపల్లి మాల్యాద్రి, ఉలవపాడుకి చెందిన జమ్ము మాధవలను నియమించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంజయ్య మాట్లాడుతూ వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆశీస్సులతో మండలపార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినరసింహం సూచనలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలన్నారు.పార్టీశ్రేణులందరి సహాయసహకారాలతో పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు.మితభాషిగా వైసీపీకి గట్టికార్యకర్తగా గుర్తింపుపొందిన అంజయ్య పార్టీలో కష్టపడినందుకు పార్టీ తగిన పదవితో సత్కరించిందని వైసీపీ నేతలు గుత్తా గోపి,సిహెచ్ రాధాకృష్ణ,యాదవసంఘనేతలు పెయ్యల హరిబాబు,పొట్టేళ్ల అంజయ్య తదితరులు అన్నారు.పార్టీ అభివృద్దికి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినరసింహం అన్నారు.

## గోనుపల్లి ఎగువ సంఘంలో మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**గోనుపల్లి(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త :** మండలంలోని గోనుపల్లి గ్రామంలోని ఎగువ సంఘంలో శుక్రవారం మృతి చెందిన చల్లా వెంకటయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ గ్రామాధ్యక్షుడు ఈగా రాజా రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు.వెంకటయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాజా రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కర్మకాండల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదు సాయం చేశారు. గ్రామంలో పేదలు మరణిస్తే వారి కర్మకాండలకు రాజా రెడ్డి తన సొంత నిధుల నుండి రూ.5వేల నగదు సాయం అందిస్తున్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**విడవలూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం డాక్టర్ గౌతమ్, ప్రీతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు ఎలాంటి సమస్యలు ఉన్నపశు శిబిరం సంప్రదించి వ్యాధి నిర్వహణకు తగిన మందులు వాడాలని తదుపరి పాడి పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు రైతులకు అన్ని విధాలుగా ఆధారపడి ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో కృష్ణంరాజు, ఎల్ ఎస్ ఏ షరీనా, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కావలసినటువంటి యూరియాను సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్కి సంబంధించి కాని, వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు అందించలేక పోవడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేకపోవడం, తదితర స్థానిక రైతాంగ సమస్యలను కలిపి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న నిరసన కార్యక్రమం సెప్టెంబర్ 9వ తేదీన ఉదయం 09:00 లకు నెల్లూరు నగరం లోని జూళిది సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది కావున కోవూరు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున రైతులను, ముఖ్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ నాయకులతో నెల్లూరులోని తరి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించిన కోవూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి

## కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్ గా బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి నియామకం.ఎమ్మెల్యే ప్రశాంతమ్మ నివాసంలో బెజవాడ అభిమానుల సంబరాలు.బెజవాడ వంశీకృష్ణా రెడ్డికి కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకుల అభినందనలు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి.కోవూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా విడవలూరు మండలానికి చెందిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి నియామిస్తూ రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా నియమితులైన సందర్భంగా నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బెజవాడ వంశీ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డికి ఎఎంసి పదవి వరించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి చేరుకున్న విడవలూరు మండల టీడీపీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి పడ్డ కష్టం పార్టీ గుర్తించిందన్నారు. కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా రైతులతో మమేకమై వారికి అండగా వుండాలని ఎఎంసి వంశీరెడ్డిని గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హితవు పలికారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి ఫలితంగానే తనకు ఎఎంసి పదవి వరించిందని నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశించినట్లు పదవికి వన్నె తెస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికు ఎఎంసి ఛైర్మెన్ బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు. తనకు అభినందనలు తెలిపిన కోవూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియచేసారు.

## ఎరువుల కోసం రైతుల పక్షాన వైసీపీ పోరు.

- 9వ తేదీన జరిగే రైతు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు



**కందుకూరు,సెప్టెంబర్ 05,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు ఎరువులు అందక,యూరియా కోసం పగలంతా పడిగాపులు పడుతూ అల్లాడిపోతున్నారు. పంటలు దక్కించుకోవడానికి ఒక బస్తా ఎరువు దొరక్క అన్నదాత ఆరాటపడుతున్నా ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు అయినా లేదని అందుకే రైతుకు మద్దతుగా ఈనెల 9 తారీఖున రైతులు అడిగినంతగా యూరియా సప్లై చేయాలని డిమాండ్ చేస్తూ రైతు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన జరిగే కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం రైతులు, రైతు కూలీలు, రైతు పక్షపాత వాదులు అందరూ పాల్గొనాలని కోరారు. యూరియా అమ్మకాల్లో భారీ కుంభకోణానికి పాల్పడి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులను క్యూలైన్లలో ఇబ్బంది పాలు చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం కాదని దొంగ ప్రభుత్వం అని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా 9వ తారీఖున జరిగే రైతు నిరసన కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్దకు రైతులందరూ హాజరై అనంతరం సబ్ కలెక్టర్కు ఇచ్చే వినతిపత్ర కార్యక్రమంలో పాల్గొనాలని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన కరువు కరాళ నృత్యం చేస్తుందని, జగనన్న రాజ్యంలో రైతు రాజుగా వెలుగొందాడని ఆ రోజులు మళ్లీ తిరిగి రావాలంటే రైతులందరూ జగనన్న పిలుపు అందుకొని నిరసన కార్యక్రమలో స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

## స్పెషల్ గ్రీవెన్స్ డే ను సద్వినియోగపరుచుకోవాలి.



**కావలి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** భూ సమస్యలు ఎదుర్కొంటున్న షెడ్యూల్ తెగలకు చెందిన వారి సౌకర్యార్థం వారి విజ్ఞప్తులను స్వీకరించుట కొరకు కావలి డివిజనల్ రెవిన్యూ అధికారి కార్యాలయం నందు నేడు ఉదయం 10:30 నిమిషముల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించబడును అని కావలి ఆర్డిఓ సన్ని వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రత్యేకంగా షెడ్యూల్ తెగలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం

నివాళులర్పించిన మాజీ మంత్రి !!! కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పుట్టినరోజును పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం.ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి భారతదేశానికి రాష్ట్రపతి స్థానాన్ని అధిరోహించిన వ్యక్తి మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు. రాష్ట్రంలో విద్యను విద్యార్థుల గురించి ఆలోచన చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి .జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా నాడు నేడు పథకం ద్వారా స్కూల్లో స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లవిద్యను ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటును అందించారు.జగనన్న గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించారు.జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యను అందించేందుకు 17 మెడికల్ కాలేజీలు తీసుకొని వస్తే, చంద్రబాబు 10 కాలేజీలను ప్రయివేట్ పరం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే రాబోవు రోజుల్లో పేదలకు వైద్యం కూడా అందని పరిస్థితి ఏర్పడుతుంది.మిగతా రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల స్థాపనకు కృషి చేస్తుంటే, మన రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం అన్యాయం.విద్యవ్యవస్థ పట్ల అవగాహన లేని వ్యక్తి లోకేష్ నేడు రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యం.చంద్రబాబు ప్రయివేట్ కాలేజీల కమీషన్లకు కక్కుర్తిపడకుండా, పేద విద్యార్థుల ఆశలపై నీళ్ల చల్లకుండా రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

## నేడు షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక గ్రీవెన్స్‌డే

**దగదర్తి, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** భూ వివాదాలు ఎదుర్కొంటున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారి సౌకర్యార్థం వారి విజ్ఞప్తులు స్వీకరించుటకు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఈనెల 5వ తేదీ ఉదయం 10.30గంటలకు నుండి మధ్యాహ్నం 2గంటల వరకు స్పెషల్ గ్రీవెన్స్‌డే నిర్వహించడం జరుగుతుందని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రత్యేకంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## స్వామిత్వ సర్వే ఎందుకోసం

### – గ్రామ స్థాయిలో దీని ముఖ్య ఉద్దేశం ఏమిటి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామాలలో స్వామిత్వ సర్వే నిర్వహిస్తోంది. ప్రతి ఇంటిని సర్వే చేసి ఇంటి ప్లెంత్ ఏరియాతో యజమానికి ఒక ఆస్తిగా, ప్రాపర్టీ కార్డులు అంద జేసేం దుకు రూపకల్పన చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్ని ఇల్లు ఉన్నాయి తెలుసుకోవచ్చు. ఈ సర్వే ద్వారా గ్రామ స్థాయిలో ఉన్న ప్రజానీకానికి ప్రయోజనం కలిగేలా ఇంటి పత్రాలను యజమానికి అందించనున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్‌ని ప్రభాతవార్త పలకరించింది. దీనిపై శుక్రబారం పథకం యొక్క ముఖ్య ఉద్దేశంపై ముఖాముఖి చర్చించడం జరిగింది.

**ప్రశ్నః సార్ స్వామిత్వ ముఖ్య ఉద్దేశం ఏమిటి..?** జవాబుః గ్రామాలలో ప్రజలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రభుత్వం సమిత్వ పథకం రూపకల్పన చేయడం జరిగింది. గ్రామ కంఠంలో ఉన్న ఇంటి యజమానులకు, హక్కు పత్రాలు ఇవ్వడమే స్వామిత్వ ముఖ్య ఉద్దేశం. **ప్రశ్నః** నెల్లూరు రూరల్ మండలంలో ఎన్ని గ్రామాలలో ఇండ్ల సర్వే పూర్తి చేశారు. **జవాబుః** 12 గ్రామ పంచాయతీలలో స్వామిత్వ సర్వే జరుగుతోంది. ప్రస్తుతం కొనసాగిస్తున్నాం. **ప్రశ్నః** ఇంకా మండలంలో ఎన్ని గ్రామాలు సర్వే చేయాల్సి ఉంది..?**జవాబుః** రూరల్ మండంలోని అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయ సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరుకు పూర్తవుతుంది.**ప్రశ్నః** ఏ తరహా డాక్యుమెంట్లు ఇంటి యజమానికి అందిస్తారు..? **జవాబుః** ప్రాపర్టీ కార్డులు ప్రతి ఇంటి యజమానికి అందిస్తాం. పంచాయతీ కార్యదర్శుల ద్వారా అందజేస్తాం. **ప్రశ్నః** ఈ సర్వేకి ఇంటి యజమాని రుసుం చెల్లించాల్సి ఉందా..? **జవాబుః** ఇది పూర్తిగా ఉచితం. ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదు. **ప్రశ్నః** స్వామిత్వలో ఇచ్చే ప్రాపర్టీ కార్డుతో యజమాని అవసరాల నిమిత్తం బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చా..? **జవాబుః** బ్యాంకుల నుంచి రుణం పొందే అవకాశం ఉంది. **ప్రశ్నః** స్వామిత్వలో ఇచ్చిన ప్రాపర్టీ కార్డుతో ఇంకా ఉపయోగాలు ఏమిటి..?
**జవాబుః** వంశపారంపర్యంగా పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తికి(ప్రాపర్టీకి) ఇజిస్టర్ దస్తావేజులు అందుబాటులో లేవు. ఈ సర్వే నిర్వహించి ఇంటి హద్దులు, కొలతలు వేయించి ఖచ్చితత్వంతో కూడిన ప్రాపర్టీ కార్డులు అందజేస్తాము.

## గురువులకు ఘన సన్మానం



**నెల్లూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త –వైద్యం** గురువుల దినోత్సవం సందర్భంగా వాకర్స్ గ్రూపు ఆధ్వర్యంలో నాసిన సురేంద్రబాబు టీచర్(కోడూరుపాడు), శెట్టిపల్లి వీర రవీంద్ర బాబు టీచర్(సంగం మర్రిపాడు) లను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా వాకర్స్ గ్రూపు. ఈ సందర్భంగా వాకర్స్ గ్రూపు అధ్యక్షులు వాయుగుండ్ల రమేష్ కుమార్ మాట్లాడుతూ గురువులు సమాజానికి దిక్సూచి ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవడంలో సమాజం సుస్థిరంగా ముందుకు సాగడంలో గురువుల పాత్ర అత్యంత కీలకం. గురువు ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, మత్తం సమాజాన్ని తీర్చిదిద్దగల శక్తి కలవారు. భవిష్యత్తు తరాలను మంచి పౌరులుగా మలచడంలో గురువుల కృషి అపారమైంది. అందుకే ఈ గురుపూజోత్సవం సందర్భంగా మా వాకర్స్ గ్రూపులోని గురువులను సన్మానించడం మాకు గౌరవంగా ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో గురువు స్థానాన్ని మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవో భవ అని ప్రాచీన వేదాలు గుర్తించాయి. ఒక గురువు మనిషిని కేవలం చదువులోనే కాకుండా విలువలతో కూడిన జీవితం వైపు దారి తీస్తారు. విద్యార్థి భవిష్యత్తులో డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సమాజ సేవకుడు కావడం గురువు చేతుల్లోనే ఉంటుంది. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖులు చల్లా శ్రీనివాసరెడ్డి రుదిరా ఆక్వా ఉద్యోగి, శ్రీధర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ నెల్లూరు, వేమా రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్, గాదిరాజు శ్రీధర్ రాజు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, వెలగ కృష్ణారావు( స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఏపీఎస్ఆర్టీసీ నాయకులు), చిడిపోతు వెంకట నారాయణ, మురళీ(విశ్రాంతి రైల్వే ఉద్యోగి), దశరథ రామరెడ్డి(సిమెంట్ అండ్ బ్రిక్స్ వ్యాపారి), మంతు వెంకటేశ్వర్‌రెడ్డి(బిజినెస్ మాన్), జనార్ధన్‌రెడ్డి ( ఇరిగేషన్ కాంట్రాక్టర్), సుబ్బన్న(ఎక్స్ రే షాపు అధినేత), శివ పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం గురువుల గౌరవాన్ని వెలుగులోకి తెచ్చి, సమాజంలో విద్యా విలువలను మరింత పెంచిన వేడుకగా నిలిచింది.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నెల్లూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త –వైద్యం :** 33/11 కేవీ సరస్వతీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ టెక్కేమిట్ట ఫీడర్ నందు మరమ్మత్తుల పనుల కారణంగా టెక్కేమిట్ట, క్రాంతి నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.శ్రీధర్ తెలియజేశారు.

## నేడు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని ఎన్‌టీఎస్‌లో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 11 కేవీ గీతాంజలి ఫీడర్, పెద్ద పడుగుపాడు పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రాపూరులో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**రాపూరు, సెప్టంబరు5ప్రభాతవార్త :**మండల కేంద్రమైన రాపూరులోని మండల ప్రజా పరిషత్ కార్యలయంలో శుక్రవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో బాగంగా ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపఠానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం పలు వురు వక్తలు మాట్లాడుతూ సమాజా నిర్మాణంలో కీలకపాత్ర పోషించే ఉపాధ్యా యుల వృత్తిని గౌరవించి వారికి ఒక ప్రత్యేక రోజును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంత రం రాధాకృష్ణ జయంతి ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన పలువురికి మండల విద్యాశాఖాధికారి 2 జిలానీ భాషా శాలువా కప్పి, పూలమాల వేసి, మెమోంటో ఆందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు,అవార్డు గ్రహితలు,సిఆర్‌పిలు పాల్గొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయుల సత్కారానికి దూరంగా యంఇఓ 1మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానానికి మండల విద్యాశాఖాధికారి 1 గుండవోలు శ్రీనివాసులు ఆలస్యంగా హాజరైనారు. దీంతో ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ప్రారంబించడంతో ఆలయ పూనిన ఆయన ఉపాధ్యాయుల సన్మానానికి దగ్గరకు రాకుండా స్టేజ్‌పైనే దురంగా వున్నారు. తాను వచ్చే వరకు వుండకుండా కాస్తా ఆలస్యానికే సన్మానం ప్రారంబించడంపై ఆయన మనస్తాపం చెందారు.

## 'పేట'లో ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు





**అనుమసముద్రంపేట,సెప్టెంబరు5,ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో శుక్రవారం మహ్మద్‌ప్రవక్త జన్మదినోత్సవం మిలాద్–ఉన్–నబి వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీఖాజా నాయబ్‌రసూల్ స్వామివారి దర్గా ప్రధాన ద్వారం నుండి జెండాలను చేతబట్టి నారాయే తక్బీర్ అల్లాహు అక్బర్, నారాయే రిసాలత్ యారసూల్ అల్లా అంటూ నినాదాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ స్థానిక దర్గా సెంటర్ నుండి గ్రామంలోని అన్ని వీధుల్లో తిరుగుతూ హజరత్ వారి బురుజు కొండమీద మిలాద్–ఉన్–నబీ జెండాను ప్రతిష్ఠించి ప్రత్యేక ఫాతిహాలు చదివి ప్రార్థనలు చేశారు. మత గురువులు మహ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని వివరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని స్థానిక ముస్లిం యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహజంచారు. రాత్రికి హైదరాబాద్‌కు చెందిన మైలానాలచే ప్రత్యేక బయాన్‌తోపాటు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమసముద్రంలో కూడా స్థానికంగా ఉన్న పెద్ద మసీదు నుండి ముస్లిం యువకులు పెద్దఎత్తున తరలివచ్చి జెండాను ఊరేగింపుగా నగారాఖానా సెంటర్ మీదుగా కొండపై ఉన్న బురుజు వద్దకు చేర్చి జెండాను ప్రతిష్టించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ ఎ.సైదులు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లిం యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బోగోలు లో మిలాడినబి వేడుకలు

**బిట్రగుంట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాడినబి వేడుకలు ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## టౌన్ ఫీడర్ కు కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు



**బిట్రగుంట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బోగోలు టౌన్ ఫీడర్ కు శుక్రవారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ట్రాన్సకో ఏఈ జడరాయ తెలి పారు. మండలంలో దశలావారిగ విద్యుత్ సమస్యలు పరిస్కారం చేస్తునట్టు ఈ సంద ర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అమరావతి పాఠశాలలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**పొదలకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడు కలు నిర్వహించారు. ముందుగా పాఠశాల కరెస్పాండెంట్ కె. సురేష్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. సమాజ నిర్మా ణంలో కీలక పాత్ర వహించే ఉపాధ్యాయుడు పేరు మీద ఒక ప్రత్యేక రోజుని ఏర్పాటు చేసి ఆ వృత్తిని గౌరవించడం మా పాఠశాల సాంప్రదాయమని తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ జయంతి ప్రాముఖ్యతను విద్యార్థులకి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకి నిర్వపి ంచిన క్రీడా పోటీలలో విజేతలకి బహుమతులు ప్రధానం చేశారు. గతంలో పాఠశాలలో పని చేసి ఉపా ధ్యాయ పోస్ట్‌లకు ఎంపికైన టి.స్వప్న, కె.హైందవి గార్లను ఈ సందర్భంగా సన్మానించారు. ఉపాధ్యా యులందరిని శాలువాతో సన్మానించి, స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హై స్కూల్ నందు గురుపూజోత్సవ కార్యక్రమము



**జలదంకి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** గురుపూజోత్సవ కార్యక్రమం జలదంకి లోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్ బత్తిన అయ్యల రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి సెక్షన్ గురువును ఆ సెక్షన్ విద్యార్థులు ఘనంగా శాలువా కప్పి, పూలమాలను వేసి, రకరకాల పండ్లు సమర్పించి పూజించారు. స్కూల్ లో ఉన్న అన్ని సెక్షన్స్ విద్యార్థులు ప్రతి గురువును సన్మానించారు.టీచర్స్ మరియు విద్యార్థులు అందరూ కలసి కరస్పాండెంట్ మరియు భారత విద్యాసిరోమణి అయిన అయ్యల రెడ్డి ని ఉప్పొంగిన అభిమానంతో సత్కరించారు. ప్రీప్రైమరి విద్యార్థులు అందరూ కలసి పాఠశాలలో పనిచేసే ఆయమ్మను సన్మానించడం గొప్ప విశేషం, అందరూ కలసి వ్యాన్ డ్రైవర్ ప్రేమచంద్ ను సన్మానించడం జరిగింది. అనంతరం శ్రీ సాయి విద్యార్థులు మాట్లాడారు విద్యా అభివృద్ధికి సహకరించే, నేర్పించే, సహాయపడే ప్రతి ఒక్కరిని గౌరవించాలన్నారు విద్యా ఆశయ సాధనకు జీవం పోసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తనాన్ని తెలియజేసినారు. కరస్పాండెంట్ అయ్యల రెడ్డి మాట్లాడారు సర్వేపల్లి సాధారణ కుటుంబంలో చిన్న ఉపాధ్యాయుడు గా జీవితం ప్రారంభించి భారత దేశ ప్రథమ పౌరుడుగా రెండు సార్లు రాష్ట్రపతి స్తానాన్ని అలంకరించారని తెలియజేసినారు. విద్యార్థులందరూ మంచి చదువుతో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాశీస్సులు తెలియజేసినారు. అలాంటి అక్షరాభ్యాసాన్ని పిల్లలకు అందించాలని ఉపాధ్యాయులకు తెలియజేసి కార్యక్రమాన్ని జనగణమన జాతీయగీతంతో ముగించడం జరిగింది.

## సృష్టిలో గురువు స్థానమే అత్యున్నతం ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** తల్లి జన్మనిస్తే, తండ్రి నడక నేర్పితే, జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని, ఈ సృష్టిలో గురువు స్థానమే అత్యున్న తమని, గురువుని పూజించడం అనేది ముల్లోకాల పూజతో సమానమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి ఎంపీడీవో కార్యాల యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఉపాధ్యాయుల ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడు ఏ స్థాయికి ఎదగగలడో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం తార్కాణమన్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి నుంచి ప్రారంభించి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవులను అలంకరించారన్నారు. అందుకే 1962 నుంచి ఆయన జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తితోనే జీవితాన్ని ప్రారంభించానని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. కావలి జె.బి. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసిన రోజులు మరువలేనివన్నారు. విద్యార్థుల మనసులను గెలుచుకోవడానికి ఉపాధ్యాయుని వాక్చాతుర్యం, ప్రవర్తన, క్రమశిక్షణ, నవ్వు అన్నీ కలగలవాలని, అప్పుడు మాత్రమే ఆయన బోధించిన పాఠాలు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. కావలి జడ్పి హై స్కూల్‌కి దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉందని, దానిని మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో చర్చించి, నిధులను సమీకరించే ప్రక్రియలో ఉన్నామని చెప్పారు. గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్‌లో చెరో 1200 మంది విద్యార్థులు చదువుకునే విధంగా తరగతి గదులు, ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే దాతల సహకారంతో నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించామని వివరించారు. ఉపాధ్యాయులు లక్షలాది మంది జీవితాలను తీర్చిదిద్దగలరని, చెడిపోయే వ్యక్తిని సక్రమ మార్గంలో నడిపించేది గురువేనని, అందుకే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకొచ్చే కృషి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, వాటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరించేందుకు సిద్ధమని ఎమ్మెల్యే ప్రకటించారు. గురుదక్షిణగా ఇది నా కర్తవ్యమని భావిస్తున్నాని, మీ అందరితో కలిసి విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తాన న్నారు. ఎమ్మెల్యేగా కాదు, గురువుగా మీ వెనక నడవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, వెంకట సుబ్బయ్య, కావలి ఏఎంసి ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఎంపీడివో శ్రీదేవి, టిటిపి కావలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నాయ కులు పొట్లూరు శ్రీనివాసులు, కండ్లకుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా టీచర్స్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రైతుకు విత్తు నుండి విక్రయం వరకు సాయమందించిన వైఎస్ ప్రభుత్వం



**ఆత్మకూరు ,సెప్టెంబరు5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు పంట నాటడం నుండి అమ్మే వరకు సహకారం అందించి రైతులకు వెన్నుదన్నుగా ఉన్నారని వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు యూరియాకోసం , ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఆ సమస్యను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రకటన చేయగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు లు హడావిడిగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి యూరియా కొరత లేదని ప్రతిపక్షం విషప్రచారం చేస్తుందన్నారని అయితే వారి ఆస్థాన పత్రికలే యూరియా కొరతపై రోజుకో కథనం ప్రచురిస్తున్నారని ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50శాతం ప్రభుత్వ ఆదీనంలోని మార్క్‌ఫెడ్‌లకు మిగిలిన 50శాతం ప్రవేటుకు కేటాయిస్తారని మార్క్‌ఫెడ్‌ద్వారా ఈఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా పిఎసిఎస్‌లకు , ఎఫ్‌పిఒల ద్వారా పంపిణీ చేస్తారన్నారు. అలా కాకుండా మార్క్‌ఫెడ్ ఇవ్వాల్సిన 50శాతం ఎరువులను తగ్గించి ప్రవేటుకు ఎందుకు కేటాయించారని, మంత్రి అచ్చెన్నాయుడు ఏం ఆశించి ఈ నిర్ణయం తీసుకు న్నారో దీనికి బాధ్యులెవరో చెప్పాలన్నారు. రైతు రోడ్డుపైకి రావడమంటే రాష్ట్రం భవిష్యత్తు కూలిపోవ డమేనని, ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులు నష్టపోయారన్నారు. ఈవైఫల్యాలను ప్రజల ముందుంచడమే వైసిపి బాధ్యతన్నారు. అందుకే ఈనెల 9న వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్లు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్‌సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషనల్ కార్యదర్శి పులిమి వెంకట రమేష్‌రెడ్డి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు.



**కావలి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు, హిందూ సోదర సోదరీమణులు కలిసి ఐక్యతకు నాంది పలికే ర్యాలీని కావలి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ర్యాలీ శాంతియుత వాతావరణంలో, మత సామరస్యానికి నిదర్శనంగా ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జననం మానవాళికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఆయన బోధనలు కేవలం ముస్లింలకే కాకుండా ప్రపంచ సమాజానికీ ఒక వెలుగుదీపమన్నారు. పవిత్ర ఖురాన్ రచన ద్వారా ఇస్లాం మతానికి, ఆచార సంప్రదాయాలకు నూతన దారిని చూపించారన్నారు. ఆయన జీవితమే త్యాగం, క్రమశిక్షణ, శాంతి, సహనం పాఠాలను మనకందించిందన్నారు. అదే విధంగా భారతదేశం అనేది హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మరియు అన్ని మతాలు కలసికట్టుగా జీవించే దేశమన్నారు. ఖురాన్, భగవద్గీత, బైబిల్ మానవ సమాజానికి శ్రేయస్సు చెప్పే గ్రంథాలన్నారు. కావలి పట్టణంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉత్సవాన్ని నిర్వహించడం సర్వమత సామరస్యానికి ప్రతీకని ఎమ్మెల్యే అన్నారు. ముస్లిం సోదరుల ఆహ్వానం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, అందరూ పరస్పరం ప్రేమ, గౌరవాలతో జీవించాలని, సమాజంలో ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, స్థానిక ప్రజలు, హిందూ సోదరులు, పట్టణ ప్రముఖులు విస్తృతంగా పాల్గొన్నారు.

## సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కావలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదనీ అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ భారత దేశ రాష్ట్రప తిగా, ఉపరాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. దీనిలో భాగంగానే సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా సంస్థ సభ్యులుగా కొనసాగుతూ తద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్న ఉపాధ్యాయులు ఎం వి ఎన్ ప్రసాద రావు,జి కళ్యాణి,ఎం అజిత్ బాబు,నేలటూరి శివప్రసాద్ రెడ్డి,పి వి సాయి తేజ, షేక్.సుల్తాన్ బీబీలను శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బెజవాడ రవి కుమార్, డాక్టర్ సి హెచ్ విజయ భాస్కరరావు డాక్టర్ పి శివప్రసాద్, విశ్రాంత బి సి వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాధర్ బాషా లు పాల్గొని మాట్లాడారు నేడు సన్మానం పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే కాకుండా గత 10 సంవత్సరాల నుంచి సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక మంది పేదలకు సేవలందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి గొప్ప మనసున్న ఉపాధ్యాయులను సన్మానించడం తమకెంతో సంతోషంగా ఉందని తెలి పారు. ఉపాధ్యాయుల ందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మరియు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు .

## నేడు గిరిజనులకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ డే



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గిరిజనులకు సంబంధించి వారి సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం నిర్వహించే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని కోవూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గిరిజన కాలనీలో ఉన్న వారు ఈ గ్రీవెన్స్‌డేకు హాజరై తమ సమస్యలపై అర్జీలు ఇచ్చి వాటిని పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సర్వేపల్లి సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** భారత ఉప రాష్ట్రపతిగా పనిచేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించిన ఉపాధ్యా యుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు నేటి యువతరానికి ఆదర్శప్రాయమని అన్నారు. కోవూరులోని మండల ప్రాథ మిక విద్యా వనరుల కేంద్రంలో ఉన్న సర్వేపల్లి విగ్రహానికి శుక్రవారం పలు యూనియన్లకు సంబంధించిన ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ ఉద్యోగ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## మాజీ మంత్రి నల్లపరెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలిపిన కాకాణి



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిగిన రాజకీయ అల్లర్లు, ఉద్రిక్తత చెలరేగిన నేపథ్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంపై టీడీపీ గూండాలు దాడి జరిపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి జరిగిన సంఘటన తెలుసుకుని దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు. ఈ ఘటన కారణంగా సమాజంలో శాంతి, మంచి వాతావరణం కలుషితమవుతాయన్నారు. ఒక మాజీ మంత్రికి ఈ విధంగా దాడి జరగడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## గీతాంజలిలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశా లలో భారతదేశ మాజీ రాష్ట్రపతి విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు ఉపాధ్యా యుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యా యుడుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేకల భాస్కర్‌రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గురువుకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రాచీన కాలం నుంచి వేదాలు, ఉపనిషత్తులు ఆచార్య దేవోభవ అంటూ ప్రకటించాయన్నారు. విద్యార్థులు అధ్యాపకులను గురువులుగా గౌరవించాలని, వారి యొక్క ప్రతిష్టతకు భంగం కలిగించకుండా హుందా తనాన్ని చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి సామాజిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన వృత్తి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మేకల భాస్కర్‌రావును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. రవికుమార్, డాక్టర్ పీఎం కిషోర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బిజెపి ఉపాధ్యాక్షుని కలిసిన మనుబోలు జనసేన నేతలు



**మనుబోలు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** నూతనంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా ఎంపికైన సురేంద్రరెడ్డిని నెల్లూరులోని వారి నివాసలంలో మనుబోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాల ప్రసాద్ ఆధ్వర్యంలో మనుబోలు జనసైని కులు శుక్రవారం నాడు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఆయనకు శుభాకా ంక్షలు తెలిపారు. మండలంలోని పలు సమస్యలు ఆయనతో చర్చించారు. ఈకార్యక్రమంలో ఖాదర్‌వల్లి,నీటి సంఘం టిసి మెంబర్ మహేష్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త కలెక్టరేట్ విలేఖరి రిజ్వాన్‌కు మరిన్ని అభినందనలు



**నెల్లూరుసెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** రిజ్వాన్ ను రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ప్రభాతవార్త కలెక్టరేట్ రిపోర్టర్ ఎస్ కె రిజ్వాన్ రెవెన్యూ వార్తల సేకరణలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు. క్రమ శిక్షణ,అంకితభావంతో వార్త ప్రతినిధిగా పనిచేస్తూ,అందరి మన్ననలను అందుకుంటున్నారు.ఈ కోవలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జా యింట్ కలెక్టర్ కార్తీక్ రెవిన్యూ వార్తల సేకరణ పై, ఇటీవల రిజ్వాన్‌ను ప్రత్యేకంగా ప్రశంసించిన విషయం తెలిసిందే. నెల్లూరు నగరంలో జరిగిన రెవెన్యూ క్రీడలకు సంబంధించిన వార్తా సేకరణలో ప్రతిభ చాటుకున్న ఆయనను జ్ఞాపికా, ప్రశంసా పత్రంతో సన్మానించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు శుక్రవారం ఆయన సేవలను కొనియాడారు. దర్గామిట్ట నెల్లూరుక్లబ్‌లో జరిగిన ఏపీజేఏసీ అమరావతి రెవెన్యూ సంఘాల నాయకుల సమావేశంలో వార్త విలేఖరి ఎస్కే. రిజ్వాన్‌కు జ్ఞాపిక అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా అభినందించారు.

# రెయిన్ బో స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం





**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ చిట్టిబాబు నేతృత్వంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశ రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ రంగానికే వన్నె తెచ్చిన మహనీయుడు అని వక్తలు కొనియాడారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డివిజన్ సూపర్నెంట్ ఆఫ్ డివిజన్ పాల్ కిషోర్,మున్సిపల్ కార్పోరేషన్ రిటైడ్ ఆర్ఐ జి.మోజస్, వ్యాయమ పి.డి భీమతాటి వెంకటరమణయ్య వ్యవహారించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్తవేత్త అని వారు కొనియాడారు. ఆయనకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు లభించిందని అన్నారు.నేటి తరం ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన డి లక్ష్మీ, ఎస్‌కె.అయిషా, ఎం.జాన్సీ, పి.ఉషా, ప్రిన్సిపల్ పల్లిపట్టు ఎలియాజర్‌లను అతిధులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్డులు పాల్గొన్నారు.

# శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం ) ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం కరస్పాండెంట్ ఎ.రామసుబ్బారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా రిటైడ్ ప్రధానోపాధ్యాయులు టి .నరసింహమూర్తి వ్యవహారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయ వృతి చాలా ఉన్నతమైనదని అన్నారు. వేసే ప్రతి అడుగులో మన ఉన్నతిని ఆకాంక్షిస్తు విద్యార్డుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా ప్రతి గురువు పనిచేస్తారని ఆయన ప్రశంసించారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విశిష్ట తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు భారతీయ తత్త్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు.నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు వైస్ ఫ్రిన్సిఫల్ ప్రవీణా, ఫిజిక్స్ టీచర్ వెంకటరత్నమ్మ, కెమిస్ట్రీ టీచర్ ఏంజిలనా , ప్లేకాసు టీచర్ హారికలను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఫ్రిన్సిపల్ పి..సురేష్, ప్రధానోపాధ్యాయురాలు సుజాత,ప్రధానోపాధ్యాయురాలు హాన్విత,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా
# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఓంకారం



**వింజమూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** ఉత్తమ జిల్లా ఉపాధ్యా యులుగా వింజమూరు మండలం కాటేపల్లి గ్రామ వాసి ఓంకారం శ్రీనివాసరాజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం శుక్రవారం నెల్లూరులోని జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఓ. ఆనంద్ జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ముందుగా ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఓంకారం శ్రీనివాసరాజు వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీ కేఆర్ జీసీ 2లో పాఠశాల నందు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పాఠశాలలో విద్యార్థులకు వినూ త్నమైన పద్దతిలో బోధన చేస్తూ పాఠ్యాంశాలను బోధించేవాడు. ఆయన బోధనలో విద్యార్థులు సృజనాత్మకతను బయటపడే విధంగా ఆయన తనదై నటువంటి రీతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించేవాడు ఆయన బోధనలో విద్యార్థులు ఆసక్తికరంగా ఉండి పాఠ్యాంశాలను అర్థం చేసుకునేవారు అందు చేత ఆయన ఎక్కడ పని చేసిన ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన బంధువులు, మిత్రులు శ్రేయోభిలాషులు రేవతి శ్రీనివాస్, పావని, శివ, సత్యనారాయణ, పూజిత, కేసీవీఎన్ ప్రసాద్, ప్రతాప్, సందీప్‌లు అభినందనలు తెలియజేశారు.




# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఏ. గీతామాధురి



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** నెల్లూరులోని తిక్కన ప్రాంగణంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఏ. గీతా మా ధురిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతులమీదుగా శాలువా, పూలమాల, మెమెంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యా యురాలిగా ఉంటూ ఎంతో మంది విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దడంలో విశేష కృషి సలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, సమగ్ర శిక్ష పీవో వెంకటసుబ్బయ్య, ఇన్‌చార్జి డీఆర్వో విజయ్‌కుమార్, ఏఎంవో సుధీర్‌బాబు, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్, ఉన్నారు.

# ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన వంశీరెడ్డికి సన్మానం



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** : కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన బెజవాడ వంశీకృష్ణ రెడ్డిని శుక్రవారం కోవూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. రానున్న రోజుల్లో వంశీకృష్ణారెడ్డి మరిన్ని పదవులు అధిరోహించాలని ఈసందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతలు సూర్యం, బాబి, తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనంలో అపశృతి

## - ఇరువురికి గాయాలు.... తృటిలో తప్పినభారీ ప్రమాదం
## - ధ్వంసమైన స్కూటీ , దెబ్బతిన్న షట్టర్





**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** శుక్రవారం తెల్లవారుజామున కోవూరులోని సత్రం వీధి ప్రాంతంలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో అపశృతి జరిగి తృటిలో భారీ ప్రమాదం తప్పింది. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సమాచారం మేరకు కోవూరులోని సత్రంవీధి ప్రాంతంలో యథావిధిగా వినాయకచవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి అక్కడి నుంచి ఊరేగింపుగా విగ్రహం బయలుదేరింది. ఈ నేపథ్యంలో సత్రంవీధి ప్రాంతంకు వచ్చే సరికి సాయిబాబా మెడికల్స్ షాపు పక్కనే ఉన్న స్థలంలో ఈ గణేష్ ఉత్సవ నిర్వాహకులు మెట్ల ప్రాంతంలో పేలుడు సామగ్రిని నిల్వ ఉంచారు. ఈ నేపథ్యంలో రహదారిలో టపాసులు కాలుస్తుండగా అందులో ఉన్న నిప్పు రవ్వలు నిల్వ ఉన్న టపాసులపై పడి భారీ స్థాయిలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలో ఉన్న ఎలక్ట్రికల్ స్కూటీ కూడా పేలిపోయింది. ఈ సంఘటనలో సాయిబాబా మెడికల్ షాపు యజమాని బ్రహ్మయ్య సతీమణి లక్ష్మి(45) తీవ్రగాయాలయ్యాయి. అదే ప్రాంతంలో ఉన్న రామ్‌దేవ్ బాబాకు గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సిబ్బందితో వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ పేలుడు సందర్భంగా షాప్ షట్టర్ దెబ్బతినండ, షాపులో ఉన్న మెడికల్ వస్తువులు కూడా కింద పడిపోవడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దువ్వూరు పిఏసిఎస్ కమీటి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన బండా హరికిషోర్‌రెడ్డి



**సంగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు పిఏసిఎస్ కమీటి అధ్యక్షులు బండా హరికిషోర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన తోపాటు డైరక్టర్లుగా దువ్వూరుకి చెందిన జడపల్లి దయాకర్ గౌడ్, మారెళ్ళ కృష్ణయ్య కూడా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకుల సహకారంతో దువ్వూరు సొసైటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులకు,డైరక్టర్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# విశ్వసాయిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు సెప్టెంబరు 5, ప్రభాతవార్త విద్య** నగరంలోని స్థానిక మాగుంట లేఔట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉ పాధ్యాయ దినోత్సవ వేడుకలని ఘ నంగా నిర్వహించారు. తొలుత భా రత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా విధ్యా సంస్థల చైర్మన్ డాక్టరు యెన్ సత్యనారాయణ మాట్లడుతూ ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంబించిన సర్వేపల్లి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికీ సేవల అందించారని తెలిపారు. అయన సేవలని స్మరించుకుంటూ అయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతియేటా సెప్టెంబరు 5 న ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఉపాధ్యాయులు అందరూ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల సిబ్బంది చైర్మన్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విధ్యాసంస్థల డైరెక్టర్స్ కృష్ణమోహన్ , వై.శివ సంకేత్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు మిలాద్‌ఉన్‌నబీ శుభాకాంక్షలు : ఆదాల



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** శత్రువులను సైతం క్షమించాలని, ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సహనం కలిగి ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధించిన బోధనలు సదా అనుసరణీయమని నెల్లూరు పార్లమెంటు మాజీ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించి ముస్లిం సోదరులందరికీ మిలాద్‌ఉన్‌నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాలను ముస్లిం సోదరులు నెల్లూరులోని ఆయన కార్యాలయంలో వారి సంప్రదాయ ప్రకారం శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆయనకు వారి కుటుంబ సభ్యులకు అలాహ్ ఆశీస్సులు ఉండాలని ముస్లిం సోదరలు ఆకాంక్షించి మిలాద్‌ఉన్‌నబీ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ కరీం, షేక్ మొయినుద్దిన్, షేక్ అల్లాబక్షు, షేక్ షబ్బీర్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నాని, ముత్తంగి రామయ్య పలువురు ముస్లిం సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# సముద్ర స్థానానికి వెళ్లి ఇద్దరి యువకులు గల్లంతు



**కావలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్రం నందు శుక్రవారం సరదాగా కావలి ముసునూరు చెందిన పి దివాకర్, పి కిషోర్ ఇద్దరు స్నేహితులు సముద్ర స్నానానికి వెళ్లడం జరిగింది ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పెద్ద ఎత్తున సముద్రపు అలలు ఎగిసి పడటంతో యువకులు ఇద్దరు అలల తాకిడికి తట్టుకోలేక సముద్రంలో మునిగిపోయారు. ఈ విషయాన్ని గమనించిన మెరైన్ ఎస్ఐ జానకిరామయ్య ఆధ్వర్యంలో కానిస్టేబుల్ బాలసుబ్రమణ్యం మత్స్యకారుడు చిన్నస్వామి ఇద్దరు కలిసి ఆ యువకులిద్దరిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు కాపాడడం జరిగింది యువకులను ప్రాణాలతో కాపాడిన వారిని పలువురు అభినందించారు

# ప్రసన్నన్న ఇంటిపై దాడి దుర్మార్గం : కాకాణి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని సుజాతమ్మ కాలనీలో మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన ప్రసన్న కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లా రాజకీయాల్లో దేవుడిగా భావించబడే నేత నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వారసుడిగా ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజలతో మమేకమై, వారి అభిమానాన్ని చూరగన్నారు. అలాంటి కుటుంబంపై, ముఖ్యంగా పెద్దావిడ అమ్మ ఇంట్లో ఉన్నారని కూడా మరిచి రౌడీ మూకలు దాడి చేయడం అత్యంత దారుణమని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ చూడలేదని విమర్శించారు. కూటమి పాలనలో బీహార్ తరహా రాజకీయాలను పరిచయం చేస్తున్నారని, పోలీసులు సాక్షిగా దాడి జరిగి కూడా రౌడీ షీటర్లకు కొమ్ము కాస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించిన కారణంగానే ప్రసన్న కుటుంబంపై దాడి జరిగిందని, అక్రమ కేసులు బనాయించడంలో జిల్లా ఎస్పీ పీహెచ్.డి. చేసినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అరుదైన నాయకుడు ప్రసన్న కుమార్ రెడ్డిపై కేసులు నమోదు చేయడం, ఆయన ఇంటిపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చకలిపే చర్యలని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, కోవూరు నియోజకవర్గ ప్రజలు ఈ దాడిని ఖండిస్తున్నారని తెలిపారు. ప్రసన్నకు న్యాయస్థానం అండగా నిలుస్తుందని, ఖచ్చితంగా నిర్దోషిగా బయటపడతారని నమ్ముతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రసన్న కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన కాకాణి, దాడి చేసిన వారిపై పోలీసులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రసన్న ఇంటిపై దాడి జరగడం ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పతనానికి నాంది అవుతుందని హెచ్చరించారు.

# వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ సేవలు మెడికవర్ హాస్పిటల్‌లో ప్రారంభం



**నెల్లూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త – వైద్యం** షుగర్ పేషెంట్స్ కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగు పరుచుకునే చికిత్స వెరికోస్ వెయిన్స్‌కు ఆధునిక చికిత్స డయాలసిస్ పేషెంట్స్‌కు ఆధునిక సర్జరీలు మన నెల్లూరులోనే మెడికవర్ హాస్పిటల్‌లో అందుబాటులోకి వచ్చాయి. నెల్లూరు మెడికోవర్ ఆసుపత్రి, నెల్లూరులో వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ విభాగం ప్రారంభమైంది. ఇప్పటి వరకు హైదరాబాద్ లేదా చెన్నై వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉన్న రక్తనాళ, రక్త ప్రసరణ సంబంధిత ఆధునీక చికిత్సలు ఇకపై నెల్లూరులోనే మెడికవర్‌లోకి రానున్నాయి. ఈ కొత్త విభాగం ముఖ్యంగా మధుమేహ రోగులలో పాదాల సమస్యలు, రక్త నాళాల మూసుకుపోవడం వల్ల కలిగే నయం కాని గాయాలు వంటి సమస్యలకు ప్రత్యేక పరిష్కారం అందించనుంది. షుగర్ పేషెంట్స్ కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగు పరుచుకునే చికిత్స(అంప్యుటేషన్లు నివారించడం) ఈ విభాగం ప్రధాన లక్ష్యం. వేళ్ళు నల్ల బడుట, దీర్ఘకాలంగా పుండ్లు మానకపోవడం మెదలగు సమస్యలకు వాస్కులర్ సర్జరీలోని అంజియో పాస్తి స్టెంటింగ్, బైపాస్ ఆపరేషన్స్ ద్వారా చికిత్స పొందవచ్చు. అలాగే కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం అవసరమైన ప్రత్యేక శస్త్రచికిత్సలు కూడా ఇక్కడే చేయబడతాయి. డయాలసిస్ కోసం ఫిస్టులా గాఫ్ట్ శస్త్ర చికిత్సలు అత్యాధునిక సాంకేతికతలో నిర్వహించే సౌకర్యం ఏర్పాటైంది. వెరికోస్ వెయిన్స్ సమస్యలతో బాధపడుతున్న రోగులకు కూడా అత్యాధునిక శస్త్ర చికిత్సలు అందించబడడతాయి. ఈ విధానం వల్ల త్వరగా కోలుకోవడం, నొప్పి తగ్గడం, తిరిగి సాధారణ జీవన శైలిలో చేరటం సాధ్యమవుతుంది. మెడికోవర్ ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ వాస్కులర్ సర్జన్ డీఐ వై.సుదర్శన్ రెడ్డి చేరికతో ఈ విభాగం నెల్లూరులో ప్రారంభమవడం వల్ల రోగులు ఇకపై పెద్ద పట్టణాలకు వెళ్లే ఇబ్బంది లేకుండా అత్యున్నత స్థాయి రక్తనాళ, రక్త ప్రసరణ సంబంధిత ఆధునిక చికిత్సలు ఇకపై స్వస్థలంలోనే పొందగలరు అన్నారు.

**ముఖ్యాంశాలు:** షుగర్ పేషెంట్స్ కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగు పరుచుకునే చికిత్స, వెరికోస్ వెయిన్స్‌కు ఆధునిక చికిత్స, డయాలసిస్ పేషెంట్స్‌కు ఆధునిక సర్జరీలు, ప్రమాదంలో దెబ్బతిన్న రక్త నాళాలు చికిత్స, రక్తం గడ్డకట్టడం, ఇతర రక్త ప్రసరణ సమస్యలకు ట్రీట్మెంట్ అందుబాటులో కలదు అని కన్సల్టెంట్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్, డాక్టర్ సుదర్శన్‌రెడ్డి ఎంబీబీఎస్, డీఎన్‌బీ, ఎంసీహెచ్, తెలపారు ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ జి రంజిత్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ అభిజిత్, మార్కెటింగ్ హెడ్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.